
Sri Lakshmi
Srimannarayana
Sri Vishwaksenar
NAMMALWAR
MUDLIYANDAN
NATTHAMUNI
KURATHTH ALWAN
KANCHIPURNULU
PUNDARIKASHULU
EMBAR
SRIRAMAMISRULU
THIRUKURUGAI PIRAN
YAMUN
ASARA BHATTAR
DANURDAS
PERIYA
KALIVAIRIDAASAR (NAMBILLAI)
GOS PURNU
THIRUMALA NAMBI
SRI KRUSHNA PADULU
MANAVALA MAHAMUNULU
VADUGANAMBHI (ANDHRAPURNULU)
THIRUVARANGA PERUMAL ARAYAR
THIRUVAI MOZIPPILLAI
THIRUMALAI ANDAN
PILLAI LOKACHARYAR




లక్ష్మీ నాథ సమారంభాం నాథ యామున మధ్యమాం ।
అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరాం ॥

1. శ్రీరంగ నాథుడు / పెరియ పెరుమాళ్
2. శ్రీ మహాలక్ష్మి / పెరియ పిరాట్టి
3. విష్వక్సేన / సేనముదలియార్
4. శఠకోపులు / నమ్మాళ్వార్
5. నాథమునులు /నాథమునిగళ్
6. పుండరీకాక్షులు/ ఉయ్యక్కొండార్
7 శ్రీరామమిశ్రులు / మణక్కాల్ నంబి
8. యామునమునులు / ఆళవందార్
9. మహాపూర్ణులు / పెరియనంబి
10. రామానుజులు / ఎంబెరుమానార్
11. గోవింద భట్టర్ / ఎంబార్
12. పరాశర భట్టర్ / భట్టర్
13. వేదాంతులు / నంజీయర్
14. కలివైరిదాసులు / నంబిళ్ళ
15. శ్రీకృష్ణపాదులు/ వడక్కు తిరువీధి ప్పిళ్ళై
16. లోకాచార్యులు/ ప్పిళ్ళై లోకాచార్యులు
17 శ్రీశైలనాథులు/ తిరువాయ్-మొళి ప్పిళ్ళై
18. వరవరమునులు/ మణవాళ మామునులు



## ఆళ్వారుగా  మరియూ ఆచార్యులుగా శఠకోపులు

**మస్తకం శ్రీశఠారాతిం :** రామానుజులవారి తిరుముడి స్థానంలో నమ్మాళ్వార్లు ఉంటారు. పెరుమాళ్ళ తిరువడిగళ్ళకి శఠారి అని పేరు. నమ్మాళ్వార్ల తిరువడిగళ్ళకి మదురకవిఆళ్వార్ అనే పేరు అయినప్పటికీ ఆళ్వార్ తిరునగరిలో మాత్రం నమ్మాళ్వార్ల తిరువడిగళ్ళకి రామానుజమ్ అని పేరు.నమ్మాళ్వార్లను సేవించిన మధురకవి ఆళ్వార్లకి ఎట్లా అయితే కృష్ణుడు అనుగ్రహించి “కణ్ణినుణ్ “ అంటూ ప్రారంభింపజేసాడో  అట్లా రామానుజులవారి శిరస్సుని సేవిస్తే కృష్ణప్రేమ ప్రాప్తిస్తుంది.

**నాథాఖ్యం ముఖమండలమ్ :** శ్రీరామానుజులవారి తిరుముఖంలో నాథమునులు ఉంటారు. నాథమునులు దేవగానం చేయడంలో నైపుణ్యులు. అట్లా శ్రీరామానుజులవారి భగవంతుణ్ణి కీర్తించే అదరాలు కల తిరుముఖాన్ని సేవిస్తే ఆచార్య మరియూ భగవత్ కీర్తనం ప్రాప్తిస్తుంది.



## నాథ యాముని మధ్యమాం

**నేత్రయుగ్మం సరోజాక్షం** · రామానుజులవారి నేత్రాల స్థానంలో పుండరీకాక్షులుఉంటారు. పుండరీకాక్షులు నాథమునుల శిష్యులు. నాథమునుల వద్ద యున్నరెండు విద్యల్లో కైవల్యాన్ని ప్రాప్తించే అష్టాంగయోగం కన్నా మోక్షాన్ని ప్రాప్తించేనాలాయిర దివ్య ప్రబంధాన్నే అనుగ్రహించమని కోరారట. "ఉయ్యక్కొండారే" అంటూ నన్నే ఉజ్జీవంపజేసావే అని కీర్తించారట నాథమునులు. అందుకే రామానుజుల వారి నేత్రాల్ని సేవిస్తే మనకు వేదానికి సమమైన నాలాయిర దివ్యప్రబంధం కటాక్షిస్తుంది.

**కపోలం రాఘవం తథా :** రామానుజుల వారి బుగ్గల స్థానంలో శ్రీరామమిశ్రులుఉంటారు. శ్రీరామమిశ్రులు తమ ఆచార్యులైన పుండరీకాక్షుల సంతానాన్ని ఎంతోప్రేమగా చూసుకొని ఆచార్యులని సంతోషపరిచేవారు. అందుకే రామానుజుల వారిబుగ్గలను సేవిస్తే  మనకు లభించేది ఆచార్య కైంకర్యం లభిస్తుంది.

**వక్షస్థలం యామునాఖ్యం** · రామానుజులవారి విశాలమైన వక్షస్థల స్థానం యామునమునులది. నాథమునుల మనవలు మరియూ శ్రీరామమిశ్రుల శిష్యులు. "ఆముదల్వన్ ఇవన్" అంటూ రామానుజులవారికి బాల్యంలోనే యామునాచార్యుల మంగళాశాసనం కటాక్షించింది కనుకనే యామునాచార్యుల హృదయంలో ఉన్న మనో వాంఛల్ని గుర్తించగలిగారు తరువాతి కాలంలో ఆ ఆచార్య కటాక్షమే వారిని జగదాచార్యులుగా తీర్చిదిద్దింది. అందుకే రామానుజులవారి హృదయ స్థానన్ని సేవిస్తే మనకు ఆచార్య కటాక్షం లభిస్తుంది.




## రామానుజాచార్యుల పంచాచార్యులు

**కంఠం శ్రీ పూర్ణదేశికం** రామానుజులవారి కంఠ స్థానం మహాపూర్ణులది. వారికే పెరియనంబి అని కూడా తిరునామం, వారు ద్వయమంత్రాన్ని ఉపదేశించి రామనుజులవారికి ఆచార్యులయ్యారు. రామానుజులవారి కంఠాన్ని సేవిస్తే మనకు ద్వయమంత్రం లభిస్తుంది.

**బాహుద్వయం గోష్ఠిపూర్ణం :** రామానుజులవారి రెండు బాహువుల స్థానం గోష్ఠిపూర్ణులది. గోష్ఠిపూర్ణులు రామానుజులవారికి అష్టాక్షరీ మరియూ చరమ మంత్ర అర్థాలని ఉపదేశించిన ఆచార్యులు. కనుక రామానుజులవారి బాహువులని సేవిస్తే మనకు మంత్రార్థం స్పష్టం అవుతుంది.

**శైలపూర్ణం స్తనద్వయమ్** · రామానుజుల స్తన్య స్థానం శ్రీశైలపూర్ణులది. వారికే తిరుమలనంబి అని పేరు. వారు రామానుజులవారి మేనమామ కూడా తను చేసే భగవత్ కైంకర్యానికి ఆటంకం రాకుండా రోజూ తిరుమల కొండ దిగివచ్చి రామాయణ ప్రవచనాల్ని 18 సార్లు అనుగ్రహించారు. తిరుమలనంబి అనుగ్రహంచేతనే రామానుజులవారికి కాంచీపురంలో తీర్థకైంకర్యం చేసే భాగ్యం లభించింది. కనుక రామానుజులవారి స్తనములు సేవిస్తే మనకు భగవత్ కైంకర్యం లభిస్తుంది.


**కుక్షిం తు వరరంగార్యం** రామానుజులవారి ఉదర స్థానంలో ఉండేది తిరువరంగ పెరుమాళ్ అరయర్. వీరు యామునాచార్యుల కుమారులు, వీరే రామానుజులవారిని వరదరాజస్వామిని ఒప్పించి కాంచీపురం నుండి శ్రీరంగంకి తీసుకొని వచ్చారు. రామానుజులవారి ఉదరాన్ని(పొట్ట) దర్శిస్తే మనకు పరగత స్వీకార కటాక్షం లభిస్తుంది. అంటే ఆచార్యులే మన వద్దకి వచ్చి కటాక్షిస్తారట.

**పృష్ఠం మాలాధరం తథా** రామానుజులవారి వీపు స్థానంలో తిరుమాలై ఆండాన్ ఉంటారు. వారు రామానుజులవారికి భగవత్ కాలక్షేపం చేసేవారట. కనుక రామానుజులవారి వీపు భాగాన్ని సేవిస్తే తిరువాయ్ మొళి లభిస్తుంది.



## వార్తాషట్కము


**కటిం కాంచిమునిం జ్ఞేయం :** రామానుజులవారి నడుము స్థానంలో కాంచీపూర్ణులు ఉంటారు. రామానుజులవారు కాంచీపూర్ణుల ద్వారా వరదరాజ స్వామి నుండి వార్తాషట్కముని అనుగ్రహింపబడ్డారు. వారు బ్రాహ్మణులు కానప్పటికీ వారి శేషప్రసాదం కోసం రామానుజులవారు ఎంత తపించారో తెలుస్తుంది. కనుక రామానుజులవారి నడుముని సేవిస్తే ఆచార్య ఉచ్ఛిష్టం(శేషప్రసాదం) లభిస్తుంది. ఆచార్యుల శేషప్రసాదం మనల్ని వెంటనే తరింపజేస్తుంది.




## రామానుజులవారి శిష్యులు

**సూత్రం కూరపతిం తథా :** రామానుజులవారి యజ్ఞోపవీతమే కూరత్తాళ్వాన్. రామానుజులవారు శ్రీభాష్యాన్ని అనుగ్రహించటానికి కారకులు కూరత్తాళ్వాన్. రామానుజులవారికి ఉపద్రవం ఏర్పడ్డప్పుడు తన నేత్రాలనే త్యాగంచేసి రక్షించిన ప్రమాత అంటే రామానుజ కైంకర్యం చేసినవారు కూరత్తాళ్వాన్. రామానుజులవారి యజ్ఞోపవీతాన్ని సేవిస్తే మనకు ప్రమాత కైంకర్యం చేసేయోగ్యత ప్రాప్తిస్తుంది.

**భాగినేయం త్రిదండం చ :** రామానుజులవారి త్రిదండస్థానం ముదలియాండాన్ లేదా దాశరథి. త్రిడండం అంటే జీవప్రకృతిని పరమాత్మ అనే మూడు తత్త్వాలని తెలిపేది. త్రిదండం వలే వారు రామానుజులవారిని ఎప్పుడూ ఆశ్రయించి ఉండేవారట. ముదలియాండాన్ వారికి శ్రీరంగ ఆస్థాన కైంకర్యాన్ని ఇచ్చారు రామానుజులవారు. రామానుజులవారి త్రిదండాన్ని సేవిస్తే మనకు దివ్యదేశ కైంకర్యం చేసేయోగ్యత ప్రాప్తిస్తుంది.








## రామానుజులవారి తరువాత అచార్య పరంపర

**గోవిందార్యం నితంబకమ్ .** రామానుజులవారి వీపు క్రింది భాగంలో ఎంబార్లు ఉంటారు. జ్ఞానాన్ని కంటితో సూచిస్తారు, భక్తిని వక్షస్థలంలో సూచిస్తారు అట్లానే వీపు క్రింది భాగం వైరాగ్యానికి సూచకం. జ్ఞానం భక్తి కంటే మనకు కలగాల్సింది వైరాగ్యం. ఎంబార్లు పరమ వైరాగ్యవంతులు, కనుకనే రామానుజులవారు వారికి సన్యాసాన్ని ప్రసాదించారు. అట్లా రామానుజులవారి వీపు క్రింది భాగాన్ని సేవిస్తే మనకు వైరాగ్యం సిద్ధిస్తుంది.

**భట్ట వేదాంతినౌ జంఘే .** రామానుజులవారి జంఘే భాగంలో పరాశరబట్టరు మరియూ నంజీయర్లు ఉంటారు. సంస్కృత వేదాంతం ద్రవిడ వేదాంతం రెండూ భగవంతుని నేత్రాల వంటివి. పరాశర బట్టర్ గొప్ప వేదాంత పండితులు. వారి శిష్యులే వేదాంతులు. వేదాంతులవారు కాలక్షేపం చాలా బాగా చేయటంచే నంజీయర్ అని మరొక తిరునామం ఏర్పడ్డది. అట్లా రామానుజులవారి జంఘే భాగాన్ని సేవిస్తే మనకు వేదాంత జ్ఞానం లభిస్తుంది.

**ఊరుయుగ్మం కలిద్విషమ్** రామానుజులవారి తొడల స్థానంలో కలివైరిదాసులు ఉంటారు. నంబిళ్ళ, నంబూద్రివరదాచార్య, లోకాచార్య అనేవి వారి తిరునామాలు. ఈడువ్యాఖ్యానాన్ని వారు అనుగ్రహించారు. ఈడు అంటే రక్షకమైనది, గోప్యమైనది, వైకుంఠానికి చేర్చేది అని అర్థం. ఈడువ్యాఖ్యానానికి ఎన్నో ఉపద్రవాలు ఏర్పడ్డా వారి శిష్యులైన మాధవాచార్యులకి ఆతరువాత పద్మనాభులవారికి ఆపై నాలూర్ పిళ్ళైకి ఆపై తిరువాయ్-మొళి పిళ్ళైకి అనుగ్రహించి గురుపరంపరలో చేరి రక్షింపబడ్డది. కనుజ రామానుజులవారి తొడల భాగాన్ని సేవిస్తే మనకు ఈడువ్యాఖ్యానం ప్రాప్తిస్తుంది.




## రామానుజులవారి తరువాత అచార్య పరంపర

**కృష్ణం జానుయుగం చైవ** రామానుజులవారి మోకాళ్ళ స్థానంలో శ్రీకృష్ణపాదులు ఉంటారు. వడక్కు తిరువీధి ప్పిళ్ళై వారి తిరునామము. నంబిళ్ళ అనుగ్రహించిన ఈడువ్యాఖ్యానాన్ని వడక్కు తిరువీధి ప్పిళ్ళై గ్రంథపరిచి, ప్రమాణ కైంకర్యం చేసినవారైనారు. మనం చేయాల్సిన కైంకర్యాలలో ప్రమాణ కైంకర్యం ఒకటి రామానుజులవారి మోకాళ్ళని సేవిస్తే మనకు ప్రమాణ కైంకర్యంచేసే యోగ్యత ప్రాప్తిస్తుంది.

**లోకం శ్రీపాదపంకజమ్** రామానుజులవారి పాదముల లేదా తిరువడిగళ్ళ స్థానంలో ప్పిళ్ళైలోకాచార్యులు ఉంటారు. వీరు వడక్కు తిరువీధి ప్పిళ్ళై కుమారులు మరియూ శిష్యులు. శ్రీరంగం మొఘలాయీల ఆక్రమణకు గురైనప్పుడు వారు నంబెరుమాళ్ళని రక్షించి ప్రమేయ కైంకర్యం అంటే భగవత్ కైంకర్యం చేసినవారైనారు. మనం చేయాల్సిన కైంకర్యాలలో ప్రమేయ కైంకర్యం ఒకటి రామానుజులవారి తిరువడిగళ్ళని సేవిస్తే మనకు ప్రమేయ కైంకర్యంచేసే యోగ్యత ప్రాప్తిస్తుంది.


**రేఖాం శ్రీశైలనాథాఖ్యం** రామానుజులవారి పాద రేఖల స్థానంలో తిరువాయ్ మొళిప్పిళ్ళై ఉంటారు. వీరు ప్పిళ్ళైలోకాచార్యుల శిష్యులు. తిరువాయ్-మొళినే తల్లిగా తండ్రిగా ఆచార్యునిగా భావించేవారట. తిరువాయ్-మొళిప్పిళ్ళై తమ చరమ సమయంలో తమ శిష్యులైన మణవాళమామునులతో ఎన్ని నేర్చిననూ తిరువాయ్-మొళితోనే కాలం వెళ్ళబుచ్చమని ప్రమాణం చేయించుకున్నారట. ఆళ్వార్ తిరునగరిలో మనం ఈనాడు సంప్రదాయం రక్షింపబడుటకు కారణం “తిరువాయ్-మొళిప్పిళ్ళై” రామానుజులవారి పాద రేఖలని సేవిస్తే మనకు తిరువాయ్-మొళియే ప్రాప్తిస్తుంది.




మామునిగళ్ తిరువాయ్ మొళి కాలక్షేప గోష్ఠి

## రంగనాథుడే ఆచార్యుడిగా స్వీకరించిన వరవరమునులు


**పాదుకాం వరయోగినం :** రామానుజులవారి పాదుకల స్థానంలో వరవరమునులు ఉంటారు. మణవాళమామునులు అని వీరికి తిరునామం. వీరి కాలక్షేపం కోసం శ్రీరంగనాథుడు సంవత్సరకాలం ఉత్సవాలన్నింటినీ పక్కకు పెట్టి వీరి శిష్యులై ఆచార్య హారాన్ని పూర్తిచేసారు. వీరు రామానుజులవారి వైభవాన్ని ఎన్నో గ్రంథాల్లో అనుగ్రహించారు. వీరు ప్పిళ్ళై లోకాచార్యులు అనుగ్రహించిన సూత్రాలకి వ్యాఖ్యానాల్ని అనుగ్రహించారు. రామానుజులవారి పాదుకల్ని సేవిస్తే మనకు వ్యాఖ్యానార్థాలు



VADUGANAMBI



THIRU KKURUGAI PIRAN



DANURDAS

## రామానుజులవారి శిష్యులు

**కాషాయం చాంద్రపూర్ణకమ్ :** రామానుజులవారి కాషాయ వస్త్రాలే ఆంధ్రపూర్ణులు. వీరికే వడుగనంబి అనే మరొక తిరునామం. రామానుజులవారి సేవయే వీరికి ఆరాధన అట, ఆచార్య అభిమానమే మనకు ఉద్ధారకం అని భావించేవారు. ఎప్పటికీ రామానుజులవారి పక్కనే ఉంటుండేవారు. రామానుజులవారి కాషాయాన్ని సేవిస్తే మనకు ఆచార్య అభిమానం ప్రాప్తిస్తుంది.

**మాలాం చ కురుకేశార్యం :** రామానుజులవారి తులసి మాల తిరుకురుగైపిరాన్. తిరుకురుగైపిరాన్ని తన కుమారులుగా భావించేవారు. తిరువాయ్-మొళికి వ్యాఖ్యానాన్ని మొదటగా అందించినవారు వీరే. రామానుజులవారినే తండ్రిగా రక్షకునిగా భావించి మోక్షాన్ని పొందారు. కనుక రామానుజులవారి తులసి మాలని సేవిస్తే మనకు శ్రీవైకుంఠ ప్రాప్తి సులభమౌతుంది.

**ఛాయాం శ్రీచాపకింకరమ్ :** రామానుజులవారి నీడయే ధనుర్దాసు. కేవలం తన భార్య నేత్రాలనే ప్రేమించే దనుర్దాసుని శ్రీరంగనాథుని నేత్ర సౌందర్యాన్ని చూపి భక్తునిగా మార్చారు రామానుజులవారు. కనుక రామానుజులవారి నీడను సేవిస్తే చాలు మనం స్వార్థ కైంకర్యాల్ని వీడి పరార్థకైంకర్యాల్ని చేసే యోగ్యత ఏర్పడుతుంది.